## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మధిర సెప్టెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు ఉత్తమఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన మధిర సిపియస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రభు దయాల్ మాటూరు హైస్కూల్ గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావుని శుక్రవారం మధిర టివియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుశ్యాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ మధిర మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం ఎంతో అభినందనీయం అన్నారు. ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంతో వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టివిఎం వాకర్స్ క్లబ్ సభ్యులు మాధవరపు నాగేశ్వరరావు వేములపల్లి విశ్వనాథం చెరుపల్లి శ్రీహరి కాలం యుగంధర్ కరివేద సుధాకర్ పుల్లఖండం చంద్రశేఖర్ మూర్తి సీనియర్ పాత్రికేయులు రావిరాల శశికుమార్ యడ్లపల్లి శ్రీనివాసరావు మక్కెన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా స్రవంతిని ప్రకటించటంపై హర్షం



ప్రజాపాలన ప్రతినిధి హైదరాబాద్ సెప్టెంబర్ 9:మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి ని ప్రకటించడంపై ఏఐసీసీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర టి పి సి సి. కార్యదర్శి. కె ఎస్ ఆనందరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి ని . ప్రకటించడంతో మునుగోడు ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలుపుతూ తన తండ్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో 5 సార్లు ఎమ్మెల్యేగా ఒక్కసారి ఎంపీగా రాజ్యసభ సభ్యునిగా ఈ నియోజకవర్గానికి ప్రజలకు ఎంతో సేవ చేసిన మంచి పేరున్న నాయకుడు గోవర్ధన్ రెడ్డి అని ఆయన తెలిపారు 2014.ఎన్నికలలో స్రవంతి కి కాంగ్రెస్ టిక్కెట్టు రాకపోవడంతో . ఆమె ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం జరిగింది 27 ఓట్లతో ఆమె 2వ స్థానం నిలిచిందని ఆయన తెలుపుతూ. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసిన పార్టీ అధిష్టానం గతంలో ఆదరణ ఉన్న మంచి పేరున్న నాయకుడని తండ్రి తర్వాత జనంలో ఉండి వారి సమస్యలు తెలుసుకుంటున్న స్రవంతికి. మంచి పట్టు ఉన్న వ్యక్తిగా నియోజకవర్గంలో ప్రజలకు ఆమె సేవలు అందిస్తూ. ప్రజలతో కలిసి పనిచేసే వ్యక్తిగా ఉన్న స్రవంతికి టికెట్టు రావడం సంతోషమని ఆయన అన్నారు. మునుగోడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు టికెట్ పై ఆశలు పెట్టుకున్న సరైన వ్యక్తిని ఎంపిక చేయడం పై ఆయన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు . ప్రస్తుతం నియోజకవర్గంలోఎన్నికల రావడంతో అందరూ కలిసి పని చేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు తనవంతుగాపులిపాలు అనే గ్రామం . మునుగోడు మండలం ఆయనకు ఈ గ్రామం కు. ఆయన కోఆర్డినేటర్ గా పనిచేయడం తో మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి గెలవటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు

## ఎస్ ఆర్ నగర్ లో మతాల కతీతంగా వినాయక నిమజ్జనం....





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):వినాయక నిమజ్జనం ను ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ వారి ప్రేరణ,సహకారం తో ఆల్ మస్జీద్ కమిటీ వారు వినూత్నంగా నిర్వహించారు.గత కొన్ని రోజులుగా మతాలకతీతంగా నిమజ్జనం జరపడానికి కృషి చేస్తున్న ఎస్ ఆర్ నగర్ పోలీసులు మస్జీద్ కమిటీల వారికి సహకారం అందించగా,నిమజ్జనానికి వినాయక విగ్రహాలతో వస్తున్న హిందూ సోదరీ సోదరులకు ముస్లిం సోదరులు ఫలహారంగా పులిహోర, మంచినీటి ప్యాకెట్ లు అందజేయడం తెలంగాణ రాష్ట్రం లో గంగా జమున తెహజీబ్ సంస్కృతికి అద్దం పడుతుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ఎస్ ఆర్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదులు కు ఆల్ మస్జీద్ కమిటీ వారితో సహా ప్రజలందరూ ధన్యవాదాలు తెలిపడం విశేషం.

## ప్రతి ఒక్కరు తమ ఓటర్‌కార్డు కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 9, ప్రజాపాలన :జిల్లాలోని ఓటర్లు తమ ఓటర్ కార్డుకు ఆధార్కార్డు అనుసంధానం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు కార్డుకు ఆధార్ నెంబర్ను అనుసంధానం చేసుకోవాలని, ఇందు కొరకు స్వచ్ఛందంగా ఓటర్లు ముందుకు రావాలని తెలిపారు. ఆధార్కార్డు నెంబరు ఓటర్ కార్డుకు అనుసంధానం చేయకపోయినప్పటికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని, ఒకే చోట ఓటు హక్కు వినియోగించు కోవాలనే ఉద్దేశంతో ఆధార్ నంబర్ను ఓటర్ కార్డుకు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఓటర్ జాబితా కీలకమైనదని, పారదర్శకంగా ఎన్నికలు జరగాలంటే ఓటరు జాబితా అత్యంత ప్రామాణికమని, వచ్చే ఎన్నికల నాటికి ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించే ప్రక్రియలో భాగంగా ఆధార్ అనుసంధానం చేయడం. జరుగుతుందని తెలిపారు. ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడం వలన ఓటు హక్కును ఒక్కసారికి మించి వినియోగించే అవకాశం నివారించవచ్చని తెలిపారు.

## పట్లూరులో లడ్డు వేలం పాట 63 వేలు: సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్





వికారాబాద్ బ్యూరో 09 సెప్టెంబర్ ప్రజా పాలన : ఓం గణానా"మ్ త్వా గణప'తిగ్ హవామహే కవిం క'వీనాముపమశ్ర'వస్తవమ్ ఎ జ్యేష్ఠరాజం బ్రహ్మ'ణాం బ్రహ్మణస్పత ఆ నః' శృణ్వన్నూతిభి'స్సీద సాద'నమ్ ఎఎ విఘ్నాలకు అధిపతి అయిన గణనాథుణ్ణి సేవించిన భక్తులకు శుభాలు కలుగుతుందని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో బస్టాండ్ కాలనీలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డు వేలం పాటలో సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ పాల్గొని కనివిని ఎరుగని రీతిలో 63 వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. భక్తితో కొలిచిన నమ్మిన భక్తులకు అనునిత్యం అండగా ఉంటూ ఏ విఘ్నము రాకుండా వినాయకుడు చూస్తాడని ప్రగాఢ విశ్వాసం. కొలిచిన వారికి కొంగు బంగారంగా విలసిల్లే విధంగా ఆశీర్వచనాలు అందజేస్తుంటారు. వినాయకుని మనసులో తలచుకొని ఏ పనులు ప్రారంభించిన విజయవంతమవుతాయని నమ్ముతారు. ఆ నమ్మకమే తాను అనుకున్న ప్రతి పనిని ప్రజాసేవలో తరింప చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గణనాథుని అనుగ్రహం వలన పట్లూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికల్లో గెలవడం నా ఆధ్వర్యంలో హనుమాన్ మందిర్ పునర్నిర్మాణం గ్రామంలోని ఆలయాల నిర్మాణానికి కంకణం కట్టుకున్నాను. మానవ శక్తికి దైవ శక్తి తోడు ఉంటే ఏ మంచి కార్యమైన సమన్వయంతో సామరస్యంగా పూర్తి చేయగలనని విశ్వాసం వ్యక్తం అయింది. నేటి మానవజాతి దైవచింతన పట్ల ఆరాధన భావం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. సమాజ సేవకు తనకు తోచిన మార్గంలో ఏదో ఒక సహాయం చేయాలని తెలిపారు. ఈ జన్మలో చేసిన మంచి పనులు తన కుటుంబ సభ్యులకు కుటుంబ ఆర్థిక అభివృద్ధికి హితోదికంగా తోడ్పడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ, నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా" గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవించాలి. మీరు ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాలని ఆ మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## హరగోపాల్‌కు కాళోజిరావు అవార్డు



ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్.9.: తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు 108 వ జయంతి ఉత్సవాల తెలంగాణ భాషా దినోత్సవము. సందర్భంగా. ప్రజా కవి, రచయిత రామోజు హరగోపాల్ భాషా సాంస్కృతిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర హోం మంత్రి మై ముద్ ఆలీ రామోజు హరగోపాల్ ను కాళోజీ. అవార్డు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు, గాయకులకు. మన రాష్ట్రం పురిటిగడ్డ అని మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రచయితలకు ప్రత్యేక గౌరవం దక్కిందన్నారు. ఇదే కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మన కళాకారులకు రచయితలకు గాయకులకు ఇలాంటి అవార్డులు చాలా తక్కువ అని ఆయన తెలిపారు ఒకప్పటి నైజాం రాష్ట్రము ఉర్దూ భాష చాలా మాట్లాడేవారని తెలంగాణ భాషలో సగం కంటే ఎక్కువ మిక్స్ అయ్యి ఉండేదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉర్దూ వక్ఫ్ బోర్డు ద్వారా ఉర్దూ రచయితలకు కళాకారులకు ప్రత్యేక స్థానం కల్పించారని ఆయన తెలిపారు.కాళోజీ అవార్డు గ్రహీత రామోజీ హరగోపాల్ రచనలు ఆయన పిచ్చగా పని చేసినప్పుడు తెలుగు వచనాలు. చెలిమి. రేపటి పొద్దు.సాగుతున్న నావయాత్ర, ఒక్కటి చాలు.నది నీడలు అనే తెలుగు కవితలు రచించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి

చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి




వికారాబాద్ బ్యూరో 09 సెప్టెంబర్ ప్రజా పాలన : స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందుతూ నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కొనియాడారు. మణికంఠ సాయి కిచెన్ అప్లియెన్సెస్ ఎలక్ట్రానిక్ ఫేబర్ షోరూమ్ ను శుక్రవారం సందర్శించిన ఎంపీ రంజిత్ రెడ్డి. కౌన్సిలర్ మాలే గాయత్రి లక్ష్మణ్ దంపతుల నూతన మణికంఠ సాయి కిచెన్ అప్లియెన్సెస్ ఎలక్ట్రికల్ ఫేబర్ షోరూమ్ ను ఎంపీ రంజిత్ రెడ్డి సందర్శించడం జరిగింది. ప్రారంభోత్సవం రోజు అనివార్య కారణాలవల్ల రాలేని ఎంపీ శుక్రవారం షో రూమ్ ను నేను సందర్శించడం ఆనందంగా ఉందని కౌన్సిలర్ గాయత్రి లక్ష్మణ్ కు తెలిపారు. ఎంపీతో పాటు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి ముత్తహర్ షరీఫ్, కౌన్సిలర్ నవీన్, కో ఆప్షన్ సభ్యులు షకీల్, దీపు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి వచ్చిన గణనాధులకు స్వాగతం పలికిన లంగర్ హౌస్ ప్రశాంత్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):లంగర్ హౌస్ ప్రశాంత్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్. బిజెపి. టిఆర్ఎస్ నాయకులు భీమ నుండి గణేష్ పూజలు కొనసాగిస్తూ ఉత్సవ కమిటీ అక్కడికి విచ్చేసిన భక్తులకు ఘన స్వాగతం పలుకుతూ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మాజీ. పీసీసీ కార్యదర్శి. సత్యం రెడ్డి. శ్రీ రాములు బి రమేష్. దేవదాస్.రఘు పాల్ రెడ్డి. శ్రీకాంత్. ఉదయ్ కుమార్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.


**హిందుస్థాన్ బయోసైన్సెస్ లిమిటెడ్**

**ప్లాట్ నెం.31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్ నెం: +91 40 23555161/23555181.**

**మెయిల్:** pharma.hindustanbio@gmail.com, **వెబ్‌సైట్:** www.hindustanbiosciences.in

CIN:L26942TG1991PLC013564

**30వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన**

హిందుస్థాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ యొక్క షేర్ హోల్డర్ల 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) శుక్రవారం 30, సెప్టెంబర్, 2022 ఉదయం 10.00 గంటలకు కంపెనీ నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ వద్ద నిర్వహించబడుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక ఎలక్ట్రానిక్ కాపీలు సెబి సర్క్యులర్ తేది మే 12, 2020 ప్రకారం కంపెనీ / డిపాజిటరీస్ వద్ద ఇ-మెయిల్ ఐడిలు నమోదు చేసుకున్న షేర్ హోల్డర్లందరికి 07-09-2022న పంపబడినవి. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 108 మరియు సెబి (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) (రిమోట్ ఇ-ఓటింగ్) యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ విధానంలో తమ ఓటు వినియోగించుకునేందుకు సదుపాయాన్ని కంపెనీ ఏర్పాటు చేసినది. ఏజిఎం తేదీన రిమోట్ ఇ-ఓటింగ్ అదేవిధంగా three- ఓటింగ్ విధానం ఉపయోగిస్తూ సభ్యులు ఓట్లు వేసే సదుపాయాన్ని సిడిఎస్ఎల్ ఏర్పాటు చేస్తుంది. సభ్యులు అందరికీ తెలియజేయబడుతున్నది:

i) 30వ ఏజిఎం నోటీసులో పేర్కొన్న బిజినెస్ ఎలక్ట్రానిక్ విధానంలో ఓటింగ్ ద్వారా చేపట్టబడుతుంది.
ii) రిమోట్ ఇ-ఓటింగ్ 27-09-2022న ఉదయం 9.00 గంటలకు ప్రారంభమవుతుంది.
iii) రిమోట్ ఇ-ఓటింగ్ 29-09-2022న సాయంత్రం 54.00 గంటలకు ముగుస్తుంది.
iv) ఎలక్ట్రానిక్ విధానంలో లేదా ఏజిఎం వద్ద ఓటు వేయుటకు అర్హత నిర్ణయించుట కొరకు కటాఫ్ తేది 23-09-2022. కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్స్ 29-09-2022 నుండి 30-09-2022 వరకు (రెండు రోజులతో సహా) మూసి ఉంచబడతాయి.
v) ఏజిఎం నోటీసు పంపిన తరువాత కంపెనీ యొక్క షేర్లు సంపాదించిన మరియు కంపెనీల యొక్క సభ్యుడు అయిన ఎవరైనా వ్యక్తి helpdesk-evoting@cdslindia.comకు అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును.
vi) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై తమ ఓటు వేయని సభ్యులు ఏజిఎం వద్ద పోల్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు. ఏజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వినియోగించుకున్న సభ్యులు కూడా ఏజిఎంకు హాజరు కావచ్చును. కాని మరల ఓటు వేయుటకు అర్హులు కారు.
vii) తమ ఇ-మెయిల్ చిరునామా నమోదు చేయని సభ్యులు డిపాజిటరీలు / కంపెనీ / రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా వెంచర్ క్యాపిటల్ మరియు కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద 30వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసులతో పాటు వార్షిక నివేదిక 2021-2022 కాపీలు స్వీకరించుటకు తమ ఇ-మెయిల్ చిరునామా నమోదు చేయవలసినదిగా కోరబడుతున్నారు.
viii) ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ https://www.hindustanbiosciences.in పై మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ https://www. evotingindia.comపై కూడా లభించును.
ix) ఏవేని విచారణలు కొరకు సభ్యులు https://www.evotingindia.comలో డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద సభ్యులు కొరకు తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఎక్యూలు) మరియు షేర్ హోల్డర్ల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను రిఫర్ చేయవచ్చును లేదా సంప్రదించండి: శ్రీ జి. శేషావతరం, మేనేజర్ అక్కౌంట్స్, ప్లాట్ నెం.31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్- 500034, తెలంగాణ. ఫోన్ నెం: 040-23555161, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com.

**బోర్డు తరఫున**
**హిందుస్థాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున**
**జె.వి.ఆర్. మోహన్‌రాజు,**
**ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్**
(DIN: 00060800)

ప్రదేశం : హైదరాబాద్
తేది : 7-9-2022